సీరియల్ — చివుకుల పురుషోత్తం

(క్రిందటి సంచిక తరువాయి)

35 రఘురామయ్య చనిపోయిన మూడవ రోజున ఒక వ్యక్తి, శేఖర్ ఇంటి కొచ్చాడు శేఖర్, రాజేశ్వరి అతన్ని గౌరవించి కూర్చోబెట్టారు. అతడు వంచిలో నుండి ఒక నీలం పాకెట్ తీస్తూ, "ఇది రఘురామయ్య నాకు వెండేండ్ల కిందట ఇచ్చాడు. మే మిద్దర్నూ కోలిగ్సుం. తను చనిపోయాక ఈ పాకెట్‌ను రాజేశ్వరిగారికి, అమ్మన్నారు" అంటూ పాకెట్‌ను రాజేశ్వరి చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు. రాజేశ్వరి పాకెట్ విప్పి మూడు పేటల బంగారు గొలుసు, ఒక పట్టు చీర, రవిక, ఒక పట్టు పరికిణీ, బాడీ తీసింది అడుగున ఒక కవరు ఉంది.

ఆ కవరు విప్పి ఇలా ఎదివింది:

"అమ్మా, రాజేశ్వరీ, నా బంగారు తల్లీ! నీవు నా బిడ్డవమ్మా. నేను నీ తండ్రిని. మీ అమ్మ తులసి నా భార్య, నా ప్రేయసీ. నా ప్రాణం. నీవు మా ప్రేమ ఫలానివి.

కానీ, తల్లీ! మా ప్రేమ మాకు విషాన్నే ఇచ్చింది. నన్ను మరీ విషజ్వాలలకు గురి చేసింది.

మీ అమ్మ నీకు చెప్పి ఉండవచ్చు నేను ద్రోహినని, దుర్మార్గుడ నని, కర్కశ పాషాణాన్నని నీవు ఇప్పుడు పెద్ద దానవై నావు. అందులో డాక్టర్‌వి కాబోతున్నావు. మానవుని లోని మంచినీ, చెడునూ గ్రహించ గలవు ఆ అతనోనే ఇంత కాలం ఈ కష్టాన్ని లాక్కొస్తున్నాను, తల్లీ మీ అమ్మ నన్నన్న మాటలను ఒక్కో దానినీ కాదనను నీ చే శిక్ష విధించినా ఆనందంగా అనుభవిస్తాను. కానీ, తల్లీ, నేనుకూడా నా కథ చెబుతాను వినమ్మా నేను చెప్పే దానిలో కల్ల బొల్లి కబుర్లు, అబద్ధాలు లేవు. కొద్ది కాలంలో ఎటు భగవంతుని దగ్గరి కెళతాను. ఆయన నన్ను విచారించి ఏ శిక్ష విధిస్తే ఆ శిక్షను సంతోషంగా అనుభవిస్తాను. ఈ కొద్ది కాలంలో అబద్ధాలు చెప్పుకుని నేను బాయికోవే దేముందమ్మా? అందుకనే జరిగిన సంగతులు జరిగినట్లుగా వ్రాస్తాను పుణ్య పాపాలను నీవే నిర్ణయించు నేను పాపినని నీకు తోచినా, క్షమించు.

నేను ఎస్. ఎస్ ఎల్. సీ. పాసై ఇంటర్‌లో చేరాను. నా క్లాస్ మేట్ తులసి చాలా అందకత్తె. నీ వలెనే! మగ పిల్లలంతా ఆడపిల్లలతో మాట్లాడాలని కుతూహల పడుతున్నా నాకు చచ్చే భయంగా ఉండేది. అందులో తులసి అంటే చాలామందికి భయం. నా పాటికి నేను చదువుకుని పోతూ ఉండేవాడిని. నాకు ఆటలన్నా, ఆకతాయి పనులన్నా చచ్చే భయం. చదువుకోవడం ఇంటి కెళ్ళడం నా పని. మొదటి సంవత్సరం ప్రశాంతంగానే గడిచింది.

రెండో సంవత్సరం మొదలైన తరవాత చాలా విశేషాలు జరిగాయి. నా పరికీతవాన్ని చూచి నా స్నేహితులు నన్ను తకరబాలుగా ఏడిపించేవారు. అలాటి సంఘటన ఒకటి జరిగింది. ఒక రోజు నా పక్కన కూర్చున్న స్నేహితు డొకడు నా పేరుతో ఒక లెటర్ వ్రాసి ఉండగా చుట్టి తులసి మీదకు విసిరాడు. అది తులసి తీసి చూచుకుని లెక్చరర్ పాఠం చెబుతున్నా లెక్క చేయక నా సీట్ దగ్గరి కొచ్చి ఆ లెటర్ చూపి, నన్ను తిట్టి, తన పుస్తకాలు తీసుకుని ప్రిన్సిపల్‌కు రిపోర్టు చేయడానికి వెళ్ళింది. నేను వణికిపోయాను.

పది నిమిషాలలో కాలేజీ ప్యూన్ నన్ను ప్రిన్సిపల్‌గారు రమ్మన్నారని పిలిచాడు. నేను వణుకుతూ - పుస్తకాలు తీసుకుని ప్రిన్సిపల్ రూము కెళ్ళాను ఆయన నన్ను చూడగానే తెగ తిట్టారు. నాకు ఏడుపొచ్చింది కళ్ళనీరు కారుతూ, 'సార్! ఆ జాబు నేను కాదు రాసింది. కావాలంటే నా రైటింగ్ చూడ'మని చెప్పి నా నోట్ పుస్తకా లిచ్చాను. ఆయన తులసి ఇచ్చిన కాయితాన్నీ, నా రైటింగ్‌నూ చూసి నన్ను వెళ్ళిపొమ్మన్నారు.

అలా జరిగింది నాకు, తులసికీ ప్రథమ పరిచయం. ఆ నాటినుండి నన్ను ప్రత్యేకమైన గౌరవంతో చూచి మాట్లాడుతూండేది తులసి.

[illegible] స్నేహమైన, ఇంకా పెరిగి ప్రేమ మారింది. ఇంటర్ పరీక్ష లయాయి. మా ప్రేమ [illegible] మనుకున్నాం. [illegible] కంటే మా పెండ్లి జరగడం అసంభవం. తులసిది గొప్ప

[illegible]

శ్రేష్ఠ నర్

[illegible] సంవత్సరం చదువుకున్నాము. ఇటువంటి విషయాలలో ఆడపిల్లలకే ప్రపంచ శ్రేష్ఠ నర్ [illegible] అయినా, తులసి నాతో రావడానికే నిర్ణయించుకుంది. నేను ఇంట్లో దొంగతనంగా వేయి రూపాయలు కాజేశాను ఇద్దరం బెజవాడ చేరుకున్నాము.వేయి రూపాయలు రెండు నెలలో ఖర్చు పెట్టేసుకున్నాము. మా ఇంటర్ చదువులకు వెంటనే ఏ ఉద్యోగం చిక్కలేదు. తిండికికూడా గడవటం లేదు. ఏం చేయాలో నాకు తోచలేదు.

ఒకనాడు తులసి నన్ను మా ఇంటికి పోయి నా భాగం అస్తి పంచుకుని రమ్మంది. నేను అలాగే ఇంటి కొచ్చి మా నాయనకు పరిస్థితి అంతా వివరించి, నాకు భాగ మివ్వమన్నాను. కానీ, ఆయన నన్ను లెక్క చేయలేదు. దావాలు వగైరాలు వేద్దామని స్టీడర్ నడిగితే— అది ఏడాది రెండేళ్ళ దాకా తేలదు, ప్రస్తుతం ఏం లాభం లేదని చెప్పాడు.

నాకు ఏమీ తోచలేదు. వే వెలగ బతకాలో, తులసి నెలాగున బతికించాలో తెలియ లేదు. అప్పుడే మా నాయన నీకు పెండ్లి సంబంధం (దుర్గతో) చూచాడు తులసి పోషణకుకూడా నెలా నెలా ఏమైనా ఇస్తే చేసుకుంటా నన్నాను. దానికి మా నాన్న ఒప్పుకున్నారు. వెంటనే పెండ్లి చేసుకున్నాను అప్పట్లో నా కంటకు మించి ఏమీ తోచలేదు. ఆ ఒప్పందానికి రాగానే తులసికి మనియార్డర్ చేశాను. తరవాత నాకు పెండ్లి అయింది దుర్గతో. పెండ్లయాక తులసిని కలిశానుగదబవాడలో. పెండ్లి చేసుకున్నందుకు నన్ను నిందించింది. ఇక నా ముఖం చూడనంది. అప్పుడు నీకు తల్లి గర్భంలో మొలుగు నెలలు నిండాయి.

తులసి మరో పట్టుదల కలది ఎలాగో పని మనిషిగా చేరి, పొట్ట పోసుకుని, హిందీ పరీక్షలు పాసై టీచర్ ఉద్యోగం సంపాదించింది. నీవు పుట్టిన తరవాత ఓ సారి తులసిని కలిసి, నాతో గుంటూరు రమ్మన్నాను రాసింది. తరవాత గుంటూరులోనే ఉద్యోగం సంపాదించింది. ఆఖరిసారిగా నీవు ఆరేడు సంవత్సరాల పిల్లగా ఉన్నప్పుడు తులసి ఇంటి కెళ్ళి, ఈ నీలం పాకెట్ ఇచ్చాను. నాతప్పు క్షమించమని అడిగాను. కానీ, తులసి పాకెట్‌ను నీతిలో పారేసి నా ముఖం చూడను పొమ్మంది, నివ్వు ఒక్కసారి ఎత్తుకుని ముద్దాడాలని నాలో ఎంత కోర్కెగా ఉండేది, నీవు పుట్టినప్పటి నుండీ. కానీ, నిన్ను తాకే అదృష్టానికికూడా నోచుకోలేదు.

తులసి విషయం లీలగా తెలిసి దుర్గ నన్ను రాచి రంపాన పెట్టి బతుకును దుర్భరం చేసింది. మెల్లగా మామ గారికి నా పైన నేరాలు చెప్పి ఆస్తి అంతా వ్రాయించుకుంది. నీవూ, తులసీ దూరమైన నాకు జీవితంలో ఉత్సాహం పోయింది. ఆ నాటి నుండీ ఇలా బతుకుతున్నాను.

నీవు పెద్ద దాని వయావు. నీ సంగతులు వింటూ ఆనందపడ్డాను. నీవు కలులో స్నేహం కట్టిపెట్టినప్పటినుండీ కాలో ఆశాజ్యోతి తిరిగి వెలిగింది. ఎలాగైనా నీ కనులు విషయం చెప్పి, నిన్ను నా బిడ్డగా చేసుకుందా మనుకున్నాను.

కానీ, నీవు నీ తల్లిని మించావు ద్వేషంలో. నా కుటుంబ పరిస్థితులో నన్నుచూచి జాలిపడాలా మనుకున్నాను. అక్కడ్డ, తెలివితక్కువతనం—అవన్నీ నీ వల్లనే వచ్చాయమ్మా నాకు. మానవుడి ఆత్మ ప్రథమ సంతానంలో ఉంటుం దంటారు. అందుకే నీపైన నాకంత మమకారం. నిన్ను చూస్తే తులసిని చూచిన దానికంటే ఎక్కువ భయంపుడుతుంది. అది బహుశః నా పాపపు ప్రవర్తనవల్ల కాబట్టు ఎన్నో సార్లు ఈ సంగతి చెబుదామనుకుంటే నోరు రాలేదు. ధైర్యం

[illegible] అనుకుంటే ఈ ప్రాణం పోయిపోతుంది. కేవలం ఎవరికో ఇచ్చి కొంటాను. అందుకే నీకు కిస్సిలంటే భయం.

మనుకు పెండ్లి, అత్తమాంటే నా బ్రాణభయం తగుబ్బనిపోయింది. నీవు నా మొదటి బిడ్డవు. నీకు పెండ్లి, గోలీలు, కనులకు అవుతున్నది. నా మనసు ఉండబట్టి లేకపోయింది. ఈ పాకెట్, ఉత్తరం ఇందులో పెట్టి నీ కిద్దా మనుకున్నాను. నీ బ్రాణభయం తులసీ బ్రాణభయం కంటె కలిపవ్వెంది. దీన్ని నీవుకూడా తీసుకో లేదు. అప్పుడు నీవు నా బిడ్డవని చెప్పడానికి ధైర్యంకాలేదు, ఇర్ద్ద యూహించుకునికూడా ఇచ్చి చిరేశాను. నీ అభిమానం, నీరుష్ణం నాకు తెలుసు. దెబుతో నీ మనుతుందో నన్ను భయంతో చెప్పలేక పోయాను.

ఈ భరించరాని దుఃఖం జన్మ త్వలలో నన్ను బ్రతికిపోతుంది. ఆ తరవాత ఈ పాకెట్ నీ కందుతుంది. మా అమ్మకని తెచ్చిన చీర, రవిక నీవు తొడుగుకో. బంగారు దండను మెడకో. ఇందులో నీకని కుట్టించిన పరికిణీ, బాడీ నీ కూతురుకు దాచు. తాత ఇచ్చాడని ఇచ్చి కట్టు నీ కూతురుకీ. నా జీవితం ధన్యమైంది దేవుడుంటాడు.

అమ్మా! ఈ క్షోభించిన ప్రాణికి రెండు కన్నీటి బొట్టు పడుతుమ్మా! నీ తండ్రి ఆత్మశాంతిస్తుంది. నీవు చేయు సంవత్సరాలు మనుషూ ఉంటుముతో బిడ్డా పొదుతో పర్దిల్లాలని దీవిస్తున్నాను, తల్లీ!

రఘురామయ్య."

రాజేశ్వరి షాక్ తిన్నది. నోట మాట రాలేదు. రఘురామయ్యగారు తనకు జన్మ నిచ్చిన తండ్రా? !

తండ్రిని మనుష్యుల్లా నన్న పంతోషం కాని, అయన పోయాడన్న దుఃఖం కాని మనసుకురాలేదు. చిత్రాంతిగా అలా నిండి గుడ్లేసుకుని చూస్తూ ఉండిపోయింది.

శేఖర్ ఆశ్చర్యంగా, ఆందోళనగా, "రాజా! ఏమిటి?" అని ఒకటికి రెండుసార్లు అడుగగా మౌనంగా ఉత్తరాన్ని శేఖర్‌కి ఇచ్చింది. శేఖర్ ఒక్క సారి చదివి, 'మై గాడ్!' అనుకుని మళ్ళీ ఉత్తరం అంతా చదివాడు.

36 రాజేశ్వరికి, మృత్యుశయ్య మీద ఉన్న రఘురామయ్య కంఠ్ల ముందు నిలబడ్డారు. ఆయన అమిత కాలంలో ఎవరికై ఎదురు చూచాడు? ఎవరి కోసం నంజ్జాలు చేశాడు? ఆయన వ్రాసిన మాటలు చూచి, "తులసీ నీళ్ళు" అన్నది దుర్గమ్మ. మెరుపు లాగా ఒక భావం గోచరించింది రాజేశ్వరికి. ఊహ. ఆయన నీళ్ళు అని వ్రాసి ఉండడు. "తులసి" అనే వ్రాసి ఉంటాడు. అంటే తన తల్లిని గురించి అరాట పడ్డాడా? దుర్గమ్మ ముఖాన్ని జ్ఞాపకం తెచ్చుకున్నది. ఆ మాటలు రచించిన దుర్గమ్మ ముఖంలో తనకు బాధ జమవడలేదు. కోపం జమవడింది. తులసీ అంటే తనతల్లి తులసి—అంటే రఘు రామయ్య ప్రేయసి అని దుర్గమ్మకు తెలుసుగా? వెంటనే దుర్గమ్మ చిత్ర ప్రవర్తన కర్థం రాజేశ్వరికి తెలిసిపోయింది.

తన తండ్రి తులసినీ చూడాలని చెప్పడానికి తంటాలు పడుతూంటే తులసినీళ్ళని కమ్మేసింది దుర్గమ్మ. తను తులసి నీళ్ళు తెచ్చి గొంతులో పోయగానే ఇక తులసిని చూడలేనని కొన ఊపిరిని పెట్టుకున్న ప్రాణాన్ని వదిలాడు నాన్న. ఎంత ప్రేమ! ఎంత ప్రేమ నాన్నకు తన తల్లి తులసి మీద!

ఈ భావం రాగానే రాజేశ్వరి గుండె వెయ్యి మెలికలు తిరిగి పోయింది. తన మీదకూడా నాన్న కెంత ప్రేమ! తనను ఒక్కసారి ఎత్తుకోవాలని ఎంత తపించి పోయాడు! బదు సంవత్సరాల నుండీ నాన్నను చూస్తూనే తను కాలం గడిపిందా? భగవాన్! నేను నాన్నను కలుసుకోవాలనీ, నాన్న నన్ను కలుసుకోవాలనీ నిరంతరం తపించి పోయామన్నమాట! అయినా ఎదురెదురుగా ఉండకూడా ఎన్నో వేలమైల్ భూలో ఉన్నట్లుండి పోయా మన్నమాట! అయితే, అమ్మ చెప్పినదంతా అబద్ధం అన్నమాట. నాన్న మద్రాసులో వ్యాపారం చెయ్యడం తుద్ద అబద్ధం. నేను కమల ఇంటికి పోతూ, వారి ఇంటి విశేషాలు చెబుతున్న ప్రతిక్షణం అమ్మకు నాన్న ఎవరో తెలుసు నన్నమాట.

ఎంత పొరబాటు! ఎంత అన్యాయం జరిగిపోయింది! తనెంత నిర్దయురాలు! ఈ నీలం పాకెట్ రెండేళ్లండ్ల కిందటనే తీసుకుని తన తండ్రి ఎవరో గ్రహించ గలిగి ఉంటే, ఒక్క ఆప్యాయమైన మాట ఆయనతో అని ఉంటే ఆయన ఇలా బతికి ఉండేవాడా? ఆయనను ఆశ్రయించు కున్న పిల్లలు దిక్కులేని పక్షులు కాకుండా ఉండేవారా?

హఠాత్తుగా రాజేశ్వరికి తన తల్లి ఒక బ్రహ్మాండమైన శునువ గోడవలె తమ తండ్రి కూతుళ్ళ ఇద్దరి నడుమా నిలిచినట్లు కనపడింది. తల్లి మీద కోపావేశంతో వణికిపోయి, "అమ్మా!" అని వెర్రి కేక వేసి విరుచుకుని పడిపోయింది రాజేశ్వరి.

"రాజా, రాజా!" అంటూ శేఖర్ రాజేశ్వరిని అక్కున జేర్చుకొని ఆమెకు ప్రథమ చికిత్స చేశాడు. నది నిమిషాలో రాజేశ్వరి కండ్లు తెరిచింది. శూన్యంగా చూస్తూ ఉండిపోయింది. అప్పటినుండీ రెండు రోజుల వరకూ అలా మహా శూన్యంలోకి చూస్తూ ఉన్నది. పూరమ్మ, సుశీల, మోహన్, శేఖర్-ఎంతమంది ఆమెను విచారిస్తూ ఉన్నా అలా గలుగా చూస్తున్నది. కానీ, ఆమె మనసులో చెలరేగుతున్న పరిచయాన్నీ, ఆయన పరిస్థితులనూ, మాటలనూ కొత్త దృక్పథంలో చూచి కష్టపడించిపోతున్నది. అయిష్టంగా చూచే సినిమాలోని బొమ్మల్లాగా అంతా ముందు కదిలిపోతున్నారు.

శేఖర్ టెలిగ్రాం చూచుకొని నరేంద్ర, మాణిక్యం వచ్చారు. వారూ మాట్లాడారు రాజేశ్వరితో. అయినా, ఏమీ రెస్పాన్సు లేదు డాక్టరు వచ్చి రాజేశ్వరిని పరీక్షించి ఏమీలేదని, సెడేషన్ ఇచ్చి వెళ్ళిపోతున్నారు.

శేఖర్ రాజేశ్వరిని వంటికి రెప్పలా కాపాడుతున్నాడు. వేళకు శేఖర్ ఇస్తే ఇంత కాఫీ తాగుతుంది. శేఖర్ కలికి ముద్దలు నోటిలో కందిస్తే తింటుంది. లేకుంటే లేదు ఏమీ మాట్లాడదు నివర్నీ రూడదు. అలా నిశ్చలంగా శూన్యంగా చూస్తూ ఉంటుంది. ఒక్క రోజు ఉండి, నరేంద్ర వెళ్ళిపోయాడు. మాణిక్యం పనిబడ్డనను పెట్టుకొని, రెండు రోజులు ఉండి వైజాగ్ వస్తానని చెప్పింది. శేఖర్ జరిగిన విషయాలన్నీ నరేంద్రకూ, మాణిక్యానికీ చెప్పాడు.

మాణిక్యం ఎన్నివార్లు మాట్లాడించినా రాజేశ్వరి ఉలకదు, పలకదు మాణిక్యం తనను క్షమించమని కూడా అన్నది, రాజేశ్వరితో. అయినా, రాజేశ్వరి మనస్సులో ఆ మాటలు దూరలేదు పంచలో దిగాలుపడి పిచ్చివాడిలాగా ఉండే రఘురామయ్య రూపం చుట్టూ తిరుగుతున్నది రాజేశ్వరి మనస్సు. తనకు అర్థరూపాయి పూలు కొనుక్కోమనిపెట్టడం, నీలం పాకెట్ ఇవ్వబోవడం, అలనాటి దృశ్యాలలో మునిగిపోయిన రాజేశ్వరి మనస్సు బాహ్య ప్రపంచపు పోరణల కతీతంగా ఉండిపోయింది.

రాజేశ్వరిని చూస్తూ కన్నీరు కారుస్తూ మాణిక్యం అంది:

"బాబూ! ఇక దాని గతి ఇంతేనా? కంటితో చూడని తండ్రిపైన అంత ప్రేమ ఉంటుందా? వేవే దానికి తల్లి, తండ్రి అయి ప్రేమనిచ్చినగదా? దానికి తండ్రి మీద అంతమమకారం ఉండటం నా కర్థం కాలేదు."

"నేను స్వానుభవంతో చెప్పగలను. అలాటి మమకారాలు ఉంటాయి. మమకారాలు తీరిపోతూంటే వాటి నిలువ, వాటి బలం మనకు తెలియదు. తీరని మమకారాలు సంవత్సరాలుగా హృదయంలో గూడుకట్టుకొని ఉంటే అవి అరని పంటలై హృదయాన్ని దహించివేస్తాయి. ద్వేషమూ అంతే. అలాగే రాజుకు కూడా తన తండ్రిని చూడాలనీ, ఈ దృష్టిలో తన వ్యక్తిత్వం ఏమిటో తెలుసుకోవాలనీ ఉన్నది. దానిని మీరు గ్రహించలేదు ఏ కొంత విశాల హృదయం మీరు చూపి ఉన్నా రాజు పరిస్థితి ఈ వా డిలా ఉండేది కాదు.

మీరు స్వార్థంతో, అంతులేని ద్వేషంతో మీ హృదయాన్ని కఠోర పాషాణం క్రింద నూర్చుకొన్నారు. మీ అర్థంలేని భయాలను గ్రహించగలను.

మీరు, మీ మొదటి భర్త మీ కులమేనని అందరికీ చెప్పుకున్నారు. అతడు పిచ్చివాడై మిమ్ములను వదిలేశాడని చెప్పారు. అవేమీ పట్టించుకోకుండా నరేంద్ర మిమ్మల్ని వివాహం చేసుకొన్నాడు. నరేంద్ర హృదయ వైశాల్యాన్ని కానీ, వారి వ్యక్తిత్వపు ఔన్నత్యంకానీ గ్రహించే సంస్కారం మీలో లేకపోయింది. ఆయన మిమ్మల్ని పద్దెనిమిదేళ్ళ కుమార్తె ఉన్నా వివాహం చేసుకున్నాడు. కానీ, మీరు ఏం చేశారు? మీ మొదటి భర్త లేక ప్రియుడు మీకంటే తక్కువకులం వాడనీ, రాజేశ్వరి అట్టివాని కూతురనీ నరేంద్రకు తెలిస్తే, మీ కాపురం చెడిపోతుందని అజ్ఞానంగా భావించుకొని, ఆ విషయాన్ని నరేంద్రకుకానీ, రాజేశ్వరికికానీ తెలియనియలేదు. అట్టి తక్కువ కులస్థుడు మీ మొదటి భర్త అని రాజేశ్వరికి తెలిస్తే, ఆమె తన తండ్రిదగ్గిరకు పోతుందేమో, లేక ఆయన యందు ప్రేమ చూపిస్తుందేమోనన్న నిష్కారణ ద్వేషం మీ హృదయాన్ని గట్టి జేసింది.

కానీ, నరేంద్ర మానవోత్తముడు. ఈ విషయాలు ఆయనకు తెలిసినా నాటిని లెక్కచేయడు. ఇప్పుడు ఆయనకు ఈ విషయాలు తెలిశాయు కదా? మీకేం నష్టం జరిగింది? త్వరలో వైజాగ్ రమ్మన్నాడే!

ఏమైనా, మీ దృష్టిలో రఘురామయ్య ఎంత ద్రోహి అయినా, రాజు యందు మీ ప్రవర్తన సమర్థనీయం గాదు, తన తండ్రినీ, తననూ కలుపుతానని మీ వద్ద రెండు మార్లు మాట తీసుకుంది. అయినా, మీరేంచేశారు? ఆమె కిచ్చిన మాటకు గడ్డిపోచ విలువ నీయలేదు.

చూడండి — అదిగో నా తల్లి మూరమ్మ. విద్యాగంధం లేని పిచ్చిది. మీకంటే ఘోరమైన అన్యాయాలను భరించింది. వావివరసలు తప్పిన మామగారి చేత పరాభవింపబడి నన్ను తన కడుపులో దాచుకొంది. తనను చంపబోతే పారి పోయింది. నన్ను కన్నది. అయినా, వాకు తల్లిమీద ప్రేమా ఉంది, తండ్రిమీదా ఉంది. వారిద్దరికీ ఒకరిమీద ఒకరికీ లేకపోనుగాక.

నానా అవస్థలూ పడి నా తండ్రి ఫోటో సంపాదించుకొచ్చాను వాళ్ళ ఊరెళ్ళి. దానిని మా తల్లికి చూపిస్తే మా తల్లి కక్కుకున్నంత పని చేసింది. అయినా, ఆయన నాకు తండ్రి. కొన్ని వేల తరాల వరకూ ఆయన రక్తాన్ని ఈ భూమి మీద నిలవ వలసిన బాధ్యత నా కుంది. నా తండ్రిని చూడలేదన్న కొరత నన్ను జీవితాంతం దహిస్తుంది. నా తండ్రియందు ద్వేషాన్ని పెంచుకొని నా వంతాన్ని ఆ ద్వేష రక్తంతో నింపనా? అలా అందరూ చేసి ఉంటే ఈ ఉన్న మానవులు మానవులేనా? కాదు. క్షమ అవసరం.

మానవుడు కూడా దేవుని తప్పులను క్షమించాలి లేకుంటే వాడు వాతనం అయిపోతాడు అంగ వైకల్యం వాడు పుట్టాడనుకోండి. వాడు దేవుణ్ణి తిడతాడు, ఇలా ఎందుకు పుట్టించావని? వాడు దేవుణ్ణి క్షమించిన మరుక్షణం పోయిగా బ్రతుకుతాడు.

మీరు క్షమించరాని మహా పాపం చేశారు. మీ కూతురి కిచ్చిన వాగ్దానాన్ని కావాలని తుంచి వేశారు తండ్రినితెలుసుకోవలెననే ఆమెకోర్కెను నిర్దాక్షిణ్యంగాఅణిచివేశారు. మీరు రఘురామయ్యగార్నిక్షమించండి, మామ అది ఆమె కనవసరం కానీ, వారిమీద కోపంతో మీ కన్న బిడ్డకు ద్రోహం చేశారు. ఈ నాటి నుండి రాజు మీద ద్వేషిస్తుంది. జీవితాంతం మిమ్మల్ని శపిస్తూ ఉంటుంది. అట్టి ద్వేషాన్ని భరించగలరా? అట్టి అపచారాన్ని సహించగలరా? ... ..."

మాణిక్యం తల వంచుకొన్నది. కన్నీళ్ళు కారుతున్నాయి ఆమె కండ్ల నుండీ.

ఐదు రోజులుగా ఒక్క మాటా పలుకా లేని రాజేశ్వరి — "శేఖర్!" అంది.

శేఖర్ ఉలిక్కిపడి రాజేశ్వరి దగ్గిరకు వచ్చి, "రాజా, రాజా, మాట్లాడు, రాజా. ఏమీ, రాజా! ఈ [illegible] బద్ధలై పోయేటట్లు ఏమీ, రాజా! నేను నిన్ను అనుమయిస్తాను. కానీ, అలా మౌనంగా ఉండకు, రాజా" అన్నాడు దీనంగా

"శేఖర్! ఆమెను వంపేయి, శేఖర్. ఆమెకూ,మనకూ ఏం సంబంధం లేదు. ఈరోజు నిన్ను మీ మామగారి ఇంటికి తీసుకుని పోతాను, శేఖర్. మీ మామగారు గంగిగోవులాంటి వాడు, శేఖర్ ... ..."

"అలాగే, రాజా. అలాగే పోదాం. నువ్వెలా చెబితే అలాగే" అన్నాడు శేఖర్, రోగుల యందు బంధువులకు చూపే అతివినయంతో.

"శేఖర్! మీ అత్తగారు — దుర్గాంబ ఉంటే — ఆమె ఏం చేస్తుందో తెలియదు బహుశః మమ్మల్ని గెంటేస్తుందేమో? అయినా, పోయి పద్దాం, శేఖర్. అక్కడ నా రక్త పృష్ఠకులవా భువ్వారు, శేఖర్ నా కిద్దరు చెల్లెళ్ళున్నారు. ఇద్దరు తమ్ము భువ్వారు. వారందరిలో నా రక్తమే ప్రవహిస్తున్నది, శేఖర్ శేఖర్! నీవు అనాథవని థియేటర్‌లో బాడీస్‌ను దిసెక్ట్ చేసేటప్పుడేగ్గా, ఒక తండ్రి పెద్ద సంతానాన్ని కోశావా, శేఖర్! అందులో నీ శేమ్మ ప్రత్యేకత కనిపించిందా, శేఖర్. శేఖర్! అలాటి దాక్టర్లకు కనిపించవు. అయినా శేఖర్, ఒక తండ్రి పెద్ద సంతానంలో అతడి ఆత్మ ఉంటుంది, శేఖర్. అందుకనే అన్నారు తండ్రికి పెద్ద సంతానం అంటే ఇష్టమని, తల్లికి [illegible] అంటే ఇష్టమనీ ... ..."

"రాజా! అలాగే పోదాం పద, రాజా" అన్నాడు శేఖర్.

"శేఖర్! ముందామె వింట్లో నిండి వంపేయి. నా తల్లి పేరు తులసి. ఆమె నా తండ్రి హృదయంలో ఉంది, శేఖర్. ఈమె ఎవరో నాకు తెలియదు. ఈమె పేరు మాణిక్యం అట. నా దేహంలో ఏ అణువూ ఈమెకు సంబంధించదని ఈమే చెప్పింది, శేఖర్. కానీ, నా తండ్రి రఘురామయ్య చెప్పారు — తన ఆత్మ నాలో ఉందట శేఖర్! నీ తల్లి నీ తండ్రి ఎవరో చెప్పింది. అత డెవడైనా నీవు నమ్మావా, లేదా? ఇదీ అంతే. నాళ్ళే దృష్టితో చెప్పినా అవి నా వేద వాక్యాలు. మా అమ్మది నాలో ఏమీ లేదు. మా నాన్న ఆత్మ నాలో ఉంది."

"అలాగే, రాజా ..." అన్నాడు శేఖర్.

మాణిక్యం అలాగే కూర్చున్నది, దిగులుగా.

శేఖర్ "అలాగే" అంటూ చూస్తున్నాడు రాజేశ్వరివంక.

"శేఖర్!" అని పెద్దగా ఇల్లంతా మార్మోగేటట్లుగా కేక పెట్టింది రాజేశ్వరి.

"చెబుతూంటే నీకు కాదూ? ముం దామెను వంపేయి. లేకుంటే ఏం జరుగుతుందో నాకే తెలియదు అంటూ కోపంతో గడగడ వణికిపోయింది రాజేశ్వరి.

క్షణంలో శేఖర్ మాణిక్యం సూట్‌కేస్ తీసుకొని, బిడ్డనెత్తుకున్న మాణిక్యాన్ని వాకిట్లోకి నడిపించుకొచ్చి రెండు రిక్షాలు మాట్లాడి, మోహన్ ఇంటికి తీసుకు వెళ్ళాడు.

మోహన్‌కు ఆమెను వైజాగ్ పంపే ఏర్పాట్లు చేయమని చెప్పి పోబోయాడు శేఖర్

"అగు, శేఖర్. నన్ను మీ ఇద్దరూ క్షమించాలి. నేను రఘురామయ్యగార్ని ద్వేషించిన మాట నిజమే పరే, పాపి అవన్నీ. రాజు మళ్ళీ నన్ను క్షమించి తల్లిగా గౌరవించగలదా?" కన్నీళ్ళు కారగా అడిగింది మాణిక్యం

"చూడండి — కాలం మాన్యలేని గాయం లేదు. ఈ క్షణాన రాజు హృదయంలో తన తండ్రిని కలుసుకోలేదన్న నిరాశాభావం అరని మంట అయి ఆమెను దహిస్తున్నది. కాల మామె హృదయంలోని మంటలను ఆర్చకపోతే అంత వరకూ ఓపికపట్టండి. నా శయక్తులా ప్రయత్నిస్తాను, ఆమె హృదయంలో మాతృప్రేమను ప్రతిష్ఠించడానికి" అన్నాడు శేఖర్.

"బాబూ! అలాగే ప్రయత్నించు. ఎంతకాలమైనా నా ఓపికగా ఎదురుచూస్తాను" అన్నది మాణిక్యం

శేఖర్ ఇల్లు చేరాడు.

(సశేషం)

జరిగిన కథ

✱

యౌవనంలో పగాపడినది రాజేశ్వరి తల్లి తులసమ్మ మగజాతి పట్ల రాజేశ్వరి పెంచుకొనడానికి అది కారణమైంది. విద్యార్థుల దండయాత్ర నుంచి రాజేశ్వరిని, తులసమ్మ కాపాడాడు పోలీసు సూపరింటెండెంటు రాజారావు. తల్లి జీవితంలో పడిన కష్టాలను వివరించి అమెను వివాహమాడి, ప్రేమను, శాంతిని, సౌఖ్యాన్ని ప్రసాదించమని కోరుతూ డాక్టర్ నరేంద్ర ప్రాసించి రాజేశ్వరి రాజేశ్వరి నిర్బంధించగా రాజేశ్వరి కాని, ఆమె తండ్రికాని, మరి ముందు అతడు ఎవరో తెలియజేయడానికి సమ్మతించింది తులసమ్మ డాక్టర్ నరేంద్ర తులసమ్మను వివాహం చేసుకొన్నాడు ఇప్పుడు తులసమ్మ పేరు మాణిక్యం తల్లి వివాహం రాజేశ్వరిలో బాలా మార్పు తెచ్చింది, తండ్రి గురించిన ధ్యాస అధికమైంది ఆమెలో. నరేంద్ర రాజేశ్వరి 'డాడీ' అని పిలువలేకపోయినందుకు మాణిక్యం ఆమెను ద్వేషించసాగింది. వైద్య విద్యార్థి శేఖర్ పట్ల అసక్తి కలిగింది రాజేశ్వరికి శేఖర్ తన వివరించాడు. తన తల్లి పేరు సూరమ్మ అని తెలుసుకొన్నాడు శేఖర్. ఆ తల్లి తిరిగి అయింది. ఆమెకోసం అన్వేషణ ప్రారంభించాడు శేఖర్ అందుకు సాయపడమని రామ్‌ను రాజేశ్వరి కోరింది కమల తండ్రి రఘురామయ్య ప్రవర్తన రాజేశ్వరిలో జాలితోబాటు సహనం కూడా కలగజేసింది. కనకనే రఘురామయ్య అభిమానంతో ఇచ్చిన కానుకను నిరాకరించింది. కమల పెండ్లిలో గలభా జరిగింది. దుర్గమ్మ మాటలకు కోపంతో ఉడికిపోయిన రఘురామయ్య పక్షవాతం వచ్చి హాస్పిటల్‌లో చేరాడు. కోరిన లాంఛనాలు ఇస్తేనే కమలను కాపురానికి తీసుకు వెళతానని భర్త రామారావు పట్టుబట్టడంతో ఆమె పుట్టింటనే ఉండిపోయింది. సూరమ్మ తెనాలిలో ఉందని రాజారావు తెలియపరచగా శేఖర్‌తోబాటు రాజేశ్వరి కూడా వెళ్ళింది ఎట్టకేలకు తల్లి కొడుకులు కలుసుకొన్నారు. శేఖర్ తన వివాహం చేసుకోమని కోరగా రాజేశ్వరి ఆనందంతో అంగీకరించింది నరేంద్ర కోరికను మన్నించి వివాహపట్టణం వెళ్ళి. అతణ్ణి 'నాన్నా!' అని పిలిచి, తన మనసుకు తృప్తి చేకూర్చింది రాజేశ్వరి మోహన్‌కు సుశీలను ఇవ్వడానికి ఆమె తండ్రి నిరాకరించాడు. సుశీల ఉత్తరం అందుకొని హైదరాబాదు వెళ్ళింది రాజేశ్వరి కమల చెప్పిన విమల వివాహం నిశ్చయమైందని, వచ్చి సహాయం చేయమని దుర్గమ్మ వ్రాసింది. రాజేశ్వరి సుశీలను తనతో గుంటూరు తీసుకొని వెళ్ళింది. అక్కడ ఆమె పథకాన్ని అనుసరించి సుశీల—మోహన్, రాజేశ్వరి—శేఖర్‌ల వివాహాలు రిజిస్ట్రార్ ఆఫీసులో జరిగాయి విద్యార్థులు చేయూత నిచ్చి, కానుకలు అందజేశారు మొత్తం కానుక ల